క్లుప్తంగా

నేడు కరెంట్ సరఫరా బంద్

నర్సాపూర్: మండలంలోని ఆవంచ, మూసాపేట, కాగజ్‌మద్దూర్ సబ్ స్టేషన్ల పరిధిలో ఈనెల 28న కరెంట్ సరఫరా ఉండదని మండల విద్యుత్ ఏఈ రాజ్‌కుమార్ తెలిపారు. శనివారం ఉదయం 11 నుంచి 4 వరకు 132/33కేవి సబ్ స్టేషన్‌లో మెయింటెనెన్స్ పనులు చేపడుతారన్నారు. మూడు సబ్ స్టేషన్లకు కరెంట్ సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని కోరారు.

విద్యార్థులకు బుక్స్ పంపిణీ



అందజేసిన పుస్తకాలతో విద్యార్థులు

వెల్దుర్తి(తూప్రాన్): మాసాయిపేట మండల పరిధిలోని రామంతాపూర్‌తండా ప్రాథమిక పాఠశాల విద్యార్థులకు జీఎంఆర్ వరలక్ష్మి ఫౌండేషన్ ఆధ్వర్యంలో జ్ఞానంతో ఆనందం అనే వర్క్ బుక్స్ అందజేశారు. విద్యార్థుల సామర్థ్యాలను పెంపొందించేందుకు ఫౌండేషన్ చేస్తున్న సహకారాన్ని ఈ సందర్భంగా పలువురు అభినందించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం నవీన్‌కుమార్, సంస్థ కో ఆర్డినేటర్ శ్రీనివాస్, ఉపాధ్యాయురాలు ఉదయశ్రీ తదితరులు పాల్గొన్నారు.

అలయ్ బలయ్‌కి తరలిన నాయకులు

టేక్మాల్(మెదక్): అందోల్ ఎమ్మెల్యే క్రాంతికిరణ్ సమక్షంలో వట్‌పల్లి మండలంలోని పోతులబోగుడలో శుక్రవారం నిర్వహించిన అలయ్‌బలయ్ కార్యక్రమానికి మండల బీఆర్‌ఎస్ నాయకులు భారీగా తరలివెళ్లారు. పలువురు కాంగ్రెస్ కార్యకర్తలు బీఆర్‌ఎస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. ఇందులో మండలాధ్యక్షుడు భక్తుల వీరప్ప, ప్రధాన కార్యదర్శి అవినాష్, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

బీఆర్‌ఎస్‌కు రాజీనామా



మాట్లాడుతున్న గౌస్

పాపన్నపేట(మెదక్): మండల పరిషత్ కో ఆప్షన్ సభ్యులు మహ్మద్ గౌస్, సీనియర్ నాయకుడు ఉమా మహేశ్వర్, పద్మశాలి సంఘం జిల్లా కార్యదర్శి తూర్పు నగేశ్, మన్సూర్ బీఆర్‌ఎస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. గురువారం వారు పాపన్నపేటలో విలేకరులతో మాట్లాడుతూ.. తెలంగాణ ఉద్యమంలో తీవ్ర కృషి చేసిన నాయకులు తమను పట్టించుకోవడం లేదని, అభివృద్ధికి సహకరించడం లేదన్నారు. దీంతో ప్రజలకు తాము జవాబు చెప్పలేక పోతున్నామన్న ఆవేదనతో బీఆర్‌ఎస్‌కు రాజీనామా చేస్తున్నట్లు ప్రకటించారు. మైనార్టీలకు బీఆర్‌ఎస్ చేసిందేమి లేదని, భవిష్యత్ ప్రణాళికను త్వరలో ప్రకటిస్తామన్నారు. కార్యక్రమంలో హఫీజ్, ఖుర్షీద్, తాజ్, ఖైరత్, ఆమేర్, పాల్గొన్నారు.

మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవం



అంబేడ్కర్ విగ్రహం వద్ద నివాళులర్పిస్తున్న మాల మహానాడు సభ్యులు

రామాయంపేట(మెదక్): పట్టణంలో శుక్రవారం మాల మహానాడు ఆవిర్భావ దినోత్సవాన్ని సంఘం ప్రతినిధులు నిర్వహించారు. ఈ సందర్భంగా సంఘం మండలాధ్యక్షుడు సిద్ధరాంలు ఆధ్వర్యంలో అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించి సంఘం జెండా ఎగురవేశారు. జనాభా ప్రతిపాదికన మాలలకు రాజకీయంగా సముచిత స్థానం కల్పించాలని సభ్యులు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో సంఘం ప్రతినిధులు టంకరి రాజు, బైరం కుమార్, పరమేశ్, తదితరులు పాల్గొన్నారు.

ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలి

ములుగు(గజ్వేల్): విద్యార్థులు ఉన్నత లక్ష్యాన్ని ఎంచుకోవాలని ములుగు ఎస్‌ఐ విజయ్‌కుమార్ సూచించారు. మండలంలోని తున్కిబొల్లారం కేజీబీవీ పాఠశాలలోని విద్యార్థులకు యాంటీ హ్యూమన్, ట్రాఫిక్, ర్యాగింగ్, గుడ్, బ్యాడ్ టచ్, సైబర్ నేరాలపై శుక్రవారం అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ అరుణ, గజ్వేల్ షీటీం బృందం అధికారి శ్రీరాములు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు షురూ



కొల్చారం(నర్సాపూర్): కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు



ప్రగతి ధర్మారంలో ధాన్యం కొనుగోలు కేంద్రం ప్రారంభిస్తున్న అధికారులు

కొల్చారం(నర్సాపూర్): ధాన్యాన్ని ఎలాంటి ఇబ్బందులు లేకుండా, రైతుల సమన్వయంతో కొనుగోలు చేపడుతున్నట్లు డీఎస్‌ఓ సూపరింటెండెంట్ అంబర్ సింగ్ రాథోడ్, మండల ప్రత్యేక అధికారి నాగరాజు పేర్కొన్నారు. శుక్రవారం మండల పరిధిలోని రంగంపేట ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ద్వారా ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా అంబర్ సింగ్ రాథోడ్ మాట్లాడుతూ.. మెదక్ డీఎస్‌ఓ పరిధిలో రైతుల నుంచి వరి ధాన్యాన్ని కొనుగోలు చేసేందుకు అన్ని ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాల్లో అవసరమైన ప్రతీ చోట కొనుగోలు కేంద్రాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఇప్పటికే అవసరమైన గన్ని బ్యాగులను సంబంధిత కేంద్రాలకు చేరవేశామన్నారు. రైతులు నాణ్యమైన ధాన్యాన్ని మాత్రమే కొనుగోలు కేంద్రాలకు తీసుకు రావాలన్నారు. ఏ,బీ గ్రేడులుగా ధాన్యాన్ని కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలుది కేంద్రాల ద్వారా మాత్రమే రైతులకు మద్దతు ధర లభిస్తుందని, ప్రైవేట్ వ్యక్తులకు ధాన్యాన్ని అమ్మి మోసపోవద్దన్నారు. ధాన్యం కొనుగోళ్ల, రవాణా పరమైన ఇబ్బందులు తలెత్తకుండా ఎప్పటికప్పుడు మానిటరింగ్ చేసేందుకు ప్రత్యేక అధికారిని నియమించినట్లు వివరించారు. ఈ విషయంలో రైతులకు వ్యవసాయ అధికారులు సైతం సహకరిస్తారని సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ గణేశ్ రెడ్డి, మానిటరింగ్ అధికారి భరత్, ఏఈఓ ప్రతిభ, పంచాయతీ కార్యదర్శి ప్రియాంక, సంఘం సీఈఓ నవీన్, సిబ్బంది శ్రీనివాస్, బీరప్ప, సిద్ధు, తదితరులు పాల్గొన్నారు.

రామాయంపేట(మెదక్): మండలంలోని ప్రగతి ధర్మారం గ్రామంలో శుక్రవారం ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని సహకార శాఖ అసిస్టెంట్ రిజిస్ట్రార్ పండిత్ ప్రారంభించారు. ఈ సందర్భంగా మండల వ్యవసాయ అధికారి రాజ్‌నారాయణ మాట్లాడుతూ.. ఈసారి మండల వ్యాప్తంగా 31 వేల పైచిలుకు మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వచ్చే అవకాశం ఉందన్నారు. ధాన్యం కొనుగోలు నిమిత్తం మండల వ్యాప్తంగా సహకార సంఘం ద్వారా 12, ఐకేపీ ద్వారా రెండు కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తామన్నారు. కొలు రైతుల సమస్యలు, ధాన్యం కొనుగోలుకు సంబంధించి ఆన్‌లైన్ విధానంలో ఏదైన సమస్యలు ఏర్పడితే వ్యవసాయ విస్తరణ అధికారులను సంప్రదించాలని ఏఓ సూచించారు. కార్యక్రమంలో సహకార సంఘం సీఈఓ నర్సింలు, కార్యదర్శి దుర్గారెడ్డి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

ఐకేపీ ఆధ్వర్యంలో..

చేగుంట(తూప్రాన్): మండలంలోని వడియారంతో పాటు ఇబ్రహీంపూర్ గ్రామాల్లో ఐకేపీ ఆధ్వర్యంలో మండల ప్రత్యేక అధికారి జయరాజ్ ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా జయరాజ్ మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలును వేగంగా నిర్వహించాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ ఆనందమేరీ, ఏడీఏ వసంతసుగుణ, ఏపీఎం లక్ష్మీనర్సమ్మ, వీఓఏ అనిత, అనుసూజ, ఐకేపీ మహిళలు పాల్గొన్నారు.

అధికార దుర్వినియోగాన్ని సహించం

నర్సాపూర్ బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్



డీలర్ల సంఘం నాయకులను నిలదీస్తున్న మురళీయాదవ్

నర్సాపూర్: అధికార దుర్వినియోగానికి ఎవరు పాల్పడినా సహించమని, ఈ మేరకు ఎన్నికల కమిషన్‌కు ఫిర్యాదు చేస్తామని నర్సాపూర్ బీజేపీ అభ్యర్థి మురళీయాదవ్ హెచ్చరించారు. శుక్రవారం పట్టణంలోని ఓ ఫంక్షన్ హాల్‌లో జరిగిన రేషన్ డీలర్ల ఆత్మీయ సమ్మేళనంలో డీలర్ల సంఘం నాయకులను నిలదీశారు. అనంతరం ఆయన విలేకరులతో మాట్లాడుతూ... ఎన్నికలు ప్రారంభ తరుణంలో బీఆర్‌ఎస్ నాయకులు రేషన్ డీలర్ల సమావేశం పెట్టి, ప్రచారం చేయడం ఎంత వరకు సమంజసమని ప్రశ్నించారు. డీలర్లు సమావేశం పెట్టుకుంటే తమకు అభ్యంతరం లేదని అన్నారు. ప్రజాస్వామ్యంలో ఓటు అందరు వేయాలని, పోటీలో ఉన్న అన్ని పార్టీలకు ప్రజలను ఓటు అడిగే హక్కు ఉందని, అధికార దుర్వినియోగానికి పాల్పడి ఓటు అడగడం సరికాదని చెప్పారు. డీలర్ల సమావేశం పెట్టి వారికి భోజనాలు పెట్టి, డబ్బుల కవర్లు ఇచ్చారని ఆరోపించారు. ఈ మేరకు తమ వద్ద ఆధారాలు ఉన్నాయని, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేస్తామని తెలిపారు. తాము ఎవరికి అనుకూలంగా పని చేయడం లేదని నిబంధనల మేరకు తాము తమ విధులు నిర్వహిస్తున్నామని డీలర్లు వారికి వివరించారు.

కాంగ్రెస్‌తో రైతులకు ఇక్కట్లు



దండుపల్లిలో ప్రచారం చేస్తున్న హేమలత

మనోహరాబాద్(తూప్రాన్): రైతులను కాంగ్రెస్ పార్టీ ఇక్కట్లపాలు చేస్తుందని జెడ్పీ చైర్‌పర్సన్ ర్యాకల హేమలత అన్నారు. శుక్రవారం మనోహరాబాద్ మండల కేంద్రంలో బీఆర్‌ఎస్ ప్రజాప్రతినిధులతో కలిసి అంబేడ్కర్ విగ్రహాన్నికి వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... కాంగ్రెస్ నాయకులు బీఆర్‌ఎస్ అందిస్తున్న రైతుబంధును అడ్డుకుంటున్నారన్నారు. కార్యక్రమంలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు పురం మహేశ్, రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుధాకర్‌రెడ్డి, తూప్రాన్ పీఏసీఎస్ అధ్యక్షుడు బాలకృష్ణారెడ్డి, వైస్ ఎంపీపీ విఠల్‌రెడ్డి, సర్పంచ్ మహిపాల్‌రెడ్డి, నాయకులు చంద్రశేఖర్, భిక్షపతి, జావీద్ పాషా తదితరులు పాల్గొన్నారు. మండల కేంద్రానికి చెందిన ఎమ్మార్పీఎస్ జిల్లా నాయకుడు, ఇటీవలె కాంగ్రెస్‌లో చేరిన రావెల్లి కృష్ణ మళ్లీ బీఆర్‌ఎస్‌లో చేరారు. అలాగే దండుపల్లిలో బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు మహేశ్ ఆధ్వర్యంలో ఇంటింటి ప్రచారాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో సర్పంచ్ లక్ష్మీ, ప్రజాప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

యువత జీవితాలతో చెలగాటం

• కాంగ్రెస్ నాయకురాలు త్రిష



వసురాంతండాలో ప్రచారం చేస్తున్న త్రిష

టేక్మాల్(మెదక్): బీఆర్‌ఎస్ ప్రభుత్వం ఉద్యోగాలు ఇవ్వకుండా యువకుల జీవితాలతో చెలగాటమాడిదని దామోదర రాజనర్సింహ కూతురు, కాంగ్రెస్ నాయకురాలు త్రిష ఆరోపించారు. మండలంలోని చంద్రు, లక్ష్మణ్, వసురాం, ముత్యాలబంధం, షాబాద్‌తండాల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని ఇంటింట ప్రచారం చేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమయిందన్నారు. కాంగ్రెస్ ఎన్నో సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి ప్రజలకు అండగా నిలుస్తుందన్నారు. అధికారంలోకి వచ్చేది కాంగ్రెస్ ప్రభుత్వమేనని ధీమా వ్యక్తం చేశారు. ఇందులో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు నిమ్మరమేశ్, మండల కోఆప్షన్ సభ్యులు మజహర్, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సంగమేశ్వర్‌గౌడ్, నాయకులు సత్యానారాయణ, మాన్ కిషన్, మల్లారెడ్డి, కిషోర్, అనిల్, సాగర్, ఆడివయ్య, లక్ష్మణ్, సేవ్యానాయక్, లక్ష్మీనారాయణ, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

సీఎం సభను విజయవంతం చేయాలి



మాట్లాడుతున్న ప్రజాప్రతినిధులు

పెద్దశంకరంపేట(మెదక్): నారాయణఖేడ్‌లో బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సోమవారం నిర్వహించే ప్రజా ఆశీర్వాద బహిరంగ సభను విజయవంతం చేయాలని బీఆర్‌ఎస్ మండలాధ్యక్షుడు మురళీపంతులు, ఎంపీపీ శ్రీనివాస్, జెడ్పీటీసీ విజయరామరాజు అన్నారు. శుక్రవారం పార్టీ కార్యాలయంలో నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడుతూ.. ప్రతీ గ్రామం నుంచి భారీ సంఖ్యలో ప్రజలు వచ్చేందుకు ఏర్పాట్లు చేయాలని, ఎమ్మెల్యేగా మరోసారి భూపాల్‌రెడ్డిని భారీ మెజారీతో గెలిపించాలన్నారు. ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు వేణుగోపాల్‌గౌడ్, రైతుబంధు అధ్యక్షుడు సురేశ్‌గౌడ్, వైస్‌ఎంపీపీ లక్ష్మీరమేశ్, మాజీ ఎంపీపీ బాసాడ రాజు, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

మనోహరాబాద్ ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడిగా రామాచారి



నూతనంగా ఎన్నికైన ప్రెస్‌క్లబ్ సభ్యులు

మనోహరాబాద్(తూప్రాన్): మండల కేంద్రంలో మండల విలేకరులు కలిసి శుక్రవారం నూతన ప్రెస్ క్లబ్‌ను ఏర్పాటు చేసుకున్నారు. అధ్యక్షుడిగా జోన్నోజీ రామాచారి, ప్రధాన కార్యదర్శిగా రాగి శ్రీనివాస్, ఉపాధ్యక్షుడిగా టి. శ్రీకాంత్, శివకృష్ణాగౌడ్, కార్యదర్శిగా ఏ.నరేశ్, సభ్యులుగా ప్రవీణ్, భరత్, శ్రావణ్, నర్సింహ, నవీన్‌లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. కాగా అధ్యక్ష కార్యదర్శులు మాట్లాడుతూ.. మండల విలేకరుల అభ్యున్నతి, సంక్షేమం కోసం పాటు పడతామని, సమస్యల కోసం పోరాడుతామని తెలిపారు.

తనిఖీల్లో నగదు, మద్యం పట్టివేత



పట్టుబడిన నగదును చూపుతున్న ఎస్‌ఐ

తూప్రాన్: పట్టణ కేంద్రంలో వాహనాల తనిఖీల్లో ఎలాంటి అనుమతులు లేని రూ.3లక్షల నగదును పట్టుకున్నట్లు ఎస్‌ఐ శివానందం శుక్రవారం తెలిపారు. వివరాలు ఇలా ఉన్నాయి. పట్టణంలో ఎన్నికల కోడ్ నేపథ్యంలో వాహనాలు తనిఖీ చేపట్టినట్లు తెలిపారు. ఈ క్రమంలోనే మాసాయిపేటకు చెందిన లక్ష్మణ్ బైక్‌పై రూ.3లక్షల నగదు ఎలాంటి అనుమతులు లేకుండా తీసుకెళ్తు పట్టుబడినట్లు పేర్కొన్నారు. దీంతో నగదును సీజ్ చేసి, ఉన్నతాధికారులకు పంపించినట్లు తెలిపారు. ఎన్నికల నేపథ్యంలో నగదు, బంగారం విషయంలో జాగ్రత్తగా ఉండాలన్నారు.

అక్రమంగా తరలిస్తున్న మద్యం పట్టివేత

అల్లాదుర్గం(మెదక్): వాహనాలు తనిఖీ చేస్తుండగా అక్రమంగా పలు వాహనాల్లో తరలిస్తున్న మద్యాన్ని పట్టుకున్నట్లు ఎస్‌ఐ ప్రవీణ్‌రెడ్డి తెలిపారు. శుక్రవారం మండల కేంద్రం చౌరాస్తాలో వాహనాలు తనిఖీ చేస్తుండగా.. కాగితంపల్లి గ్రామానికి చెందిన నర్సింలు 32 లీటర్ల అక్రమ మద్యాన్ని ఆటోలో తరలిస్తుండగా పట్టుకున్నట్లు ఎస్‌ఐ తెలిపారు. దీంతో పాటు మాందాపూర్ గ్రామానికి చెందిన గొంతు నర్సింలు, టేక్మాల్ మండలం మల్కాపూర్‌కు చెందిన పాండే నాయక్‌లు ద్విచక్ర వాహనాలపై మద్యం తరలిస్తుండగా పట్టుకున్నట్లు చెప్పారు. ఈ మేరకు ముగ్గురిపై కేసు నమోదు చేసి, దర్యాప్తు చేస్తున్నట్లు, పట్టుకున్న మద్యం విలువ రూ.16 వేల వరకు ఉంటుందన్నారు.

చిలప్‌చెడ్(నర్సాపూర్): బెల్ట్ దుకాణంలో అక్రమంగా అమ్ముతున్న మద్యాన్ని పట్టుకున్నామని ఎస్‌ఐ షేక్‌మహబూబ్ అన్నారు. మండలంలోని చిట్కుల్ గ్రామంలో శుక్రవారం రాత్రి బెల్ట్ దుకాణంపై దాడి చేసిన పోలీసులు అక్రమంగా విక్రయిస్తున్న మద్యాన్ని పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ.. గ్రామానికి చెందిన జోగిపేట రమేశ్ అక్రమంగా బెల్ట్ దుకాణం నిర్వహిస్తున్నట్లు విశ్వసనీయ సమాచారం అందడంతో, అతని దుకాణంపై దాడి చేసి రూ.8 వేల విలువ చేసే మద్యాన్ని పట్టుకొని సీజ్ చేశామన్నారు. బెల్ట్ షాపు నిర్వహిస్తున్న రమేశ్‌పై కేసు నమోదు చేశామన్నారు.

ఘనంగా అమరవీరుల సంస్కరణ వారోత్సవాలు

పోలీసుల ర్యాలీ



నిజాంపేటలో బైక్ ర్యాలీ

రామాయంపేట(మెదక్): పోలీస్ అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంర్భంగా సీఐ లక్ష్మీబాబు ఆధ్వర్యంలో రామాయంపేటలో పోలీసులు బైక్‌ర్యాలీ నిర్వహించారు. కార్యక్రమంలో ఎస్‌ఐ రంజిత్, సర్కిల్ పోలీసులతో పాటు అగ్నిమాపక సిబ్బంది పాల్గొన్నారు.

నిజాంపేట(మెదక్): మండల కేంద్రంలో శుక్రవారం పోలీసులు అమరవీరుల సంస్కరణ దినోత్సవం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ శ్రీనివాస్‌రెడ్డి మాట్లాడుతూ.. పోలీస్ అమరవీరులు విధి నిర్వహణ ప్రాణాలు కోల్పోయిన వారికి నివాళులర్పిస్తూ వారి కోసం బైక్ ర్యాలీ నిర్వహించామని తెలిపారు. ఇందులో భాగంగా ఈ నెల 29న మండలంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేస్తామన్నారు. అలాగే సైబర్ నేరాలపై జాగ్రత్తగా ఉండాలని సూచించారు. ఎవరైనా అఘంతకులు ఫోన్ చేసి, ఓటీపీలు అడిగినా.. ఫోన్ అడిగినా ఎవరికి ఇవ్వొద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది జయపాల్ రెడ్డి, వేణుగోపాల్, నవీన్, బన్సీలాల్, కృష్ణ, ఇతర సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

టేక్మాల్(మెదక్): పోలీసుల సంస్మరణ దినోత్సవంలో భాగంగా మండల కేంద్రం టేక్మాల్‌లో ఎస్‌ఐ రమేశ్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మాట్లాడుతూ... ఉద్యోగ రీత్యా ఎంతో మంది ప్రాణాలు అర్పించారని, వారిని స్మరించుకోవాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐలు దయానంద్, తుక్కయ్య, సిబ్బంది సంగయ్య, యాదగిరి, పోచయ్య, చిరంజీవి, సురేశ్, రాములుచౌహన్, కంఠేశ్వర్ తదితరులు ఉన్నారు.

పోలీస్ స్టేషన్‌ల ఓపెన్ హౌస్

కొల్చారం(నర్సాపూర్): మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్‌లో శుక్రవారం ఓపెన్ హౌస్ కార్యక్రమాన్ని నిర్వహించారు. అమరవీరుల సంస్మరణలో భాగంగా ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థులు పోలీస్ స్టేషన్‌లో ఉన్న వివిధ విభాగాలకు సంబంధించి సమాచారాన్ని అక్కడి సిబ్బంది ద్వారా తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎస్‌ఐ మహమ్మద్ గౌస్ మాట్లాడుతూ.. ఆపదలు తలెత్తినప్పుడు ఎలాంటి భయానికి లోను కాకుండా నిర్భయంగా పోలీస్ స్టేషన్‌కు వచ్చి తమ ఫిర్యాదు చేయాలని విద్యార్థులకు సూచించారు. కార్యక్రమంలో ఏఎస్‌ఐ తారా సింగ్, సిబ్బంది పాల్గొన్నారు.

తూప్రాన్: పట్టణ కేంద్రంలో పోలీసులు బైక్ ర్యాలీ నిర్వహించారు. అనంతరం నర్సాపూర్ చౌరస్తాలోని దివంగత డీఎస్పీ బాలసుబ్రమణ్యం విగ్రహానికి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో ఎస్‌ఐ శివానందం, పోలీసు సిబ్బంది, నాయకులు పాల్గొన్నారు.



టేక్మాల్‌లో...



విద్యార్థులతో మాట్లాడుతున్న ఎస్‌ఐ

నేడు, రేపు మెదక్‌లో నీటి సరఫరా బంద్

మెదక్ మున్సిపాలిటీ: పట్టణంలో శని, ఆది వారాల్లో మిషన్ భగీరథ నీటి సరఫరా ఉండదని మున్సిపల్ కమిషనర్ జానకీరాం సాగర్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. సింగూరు వద్ద పైప్‌లైన్ పగిలిపోవడంతో మరమ్మతులు జరుగుతున్నాయన్నారు. అందుకే రెండు రోజులు నీటి సరఫరా జరగదని, పట్టణ ప్రజలు సహకరించాలని కోరారు.

కౌడిపల్లిలో గ్యార్మీ పండగ

కౌడిపల్లి(నర్సాపూర్): మండల కేంద్రం కౌడిపల్లిలోని హజ్రత్ గొసెపాక్ దర్గా వద్ద శుక్రవారం ముస్లింలు గ్యార్మీ పండగ ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా దర్గా వద్ద ప్రత్యేక ప్రార్థనలు చేశారు. అనంతరం సర్పంచ్ వెంకటేశ్వర్‌రెడ్డి, సొసైటీ వైస్ చైర్మన్ చిన్నంరెడ్డి, మాజీ సర్పంచ్ శివాంజనేయులు, నర్సింహరెడ్డి, వార్డు సభ్యులు తిరుమలేశ్, మండల కోఆప్షన్ సభ్యుడు హైమద్ తదితరులను సన్మానించారు.

భరోసా కోసమే ఫ్లాగ్ మార్చ్

కౌడిపల్లి(నర్సాపూర్): ప్రజలకు భరోసా కల్పించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహిస్తున్నట్లు నర్సాపూర్ సీఐ షేక్‌లాల్ మధార్ తెలిపారు. శుక్రవారం కౌడిపల్లి, వెల్మకన్న, తిమ్మాపూర్ గ్రామాలలో సీఆర్‌పీఎఫ్, సివిల్ పోలీసులతో కలిసి ఫ్లాగ్ మార్చ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజలు స్వేచ్ఛాయుత వాతవరణంలో ఓటు వేసేందుకు పోలీసులు సంపూర్ణ భద్రత కల్పిస్తారని చెప్పారు. ఓటుహక్కును ప్రతీ ఒక్కరు వినియోగించుకొని స్వేచ్ఛగా ఓటు వేయాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌడిపల్లి ఎస్‌ఐ శివప్రసాద్‌రెడ్డి, పోలీసులు, సీఆర్‌పీఎఫ్ బలగాలు పాల్గొన్నారు.

ఐకేపీ సెంటర్లను ఏర్పాటు చేయండి



మాట్లాడుతున్న కృష్ణమూర్తి

మనోహరాబాద్(తూప్రాన్): రైతులకు ఇక్కట్లు కాకుండా మండలంలో ఐకేపీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను త్వరగా ఏర్పాటు చేయాలని మండల ప్రత్యేక అధికారి కృష్ణమూర్తి అధికారులకు సూచించారు. శుక్రవారం మండల పరిషత్ కార్యాలయంలో కలెక్టర్ ఆదేశాల మేరకు మండల అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల నేపథ్యంలో రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా ఈనెల ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ యాదగిరిరెడ్డి, మండల వ్యవసాయ అధికారి స్రవంతి, ఏపీఎం పెంటాగౌడ్, సీసీలు విజయలక్ష్మి, శోభరాణి, అగ్రికల్చర్, ఏఈఓలు నరేందర్, సచిన్, పీఏసీఎస్ రమేశ్, భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా అమ్మవారి శోభాయాత్ర

పెద్దశంకరంపేట(మెదక్): మండల కేంద్రంలో శ్రీరామ్‌సేన ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అమ్మవారి విగ్రహానికి భక్తులు ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం గురువారం రాత్రి అంగరంగ వైభవంగా శోభాయాత్ర నిర్వహించి, నిమజ్జనం చేశారు.



పెద్దశంకరంపేటలో అమ్మవారి శోభాయాత్ర



మహిళను సఖి కేంద్రానికి తరలిస్తున్న సిబ్బంది

సఖి కేంద్రానికి మహిళ

శివ్వంపేట(నర్సాపూర్): మూడు రోజుల నుంచి గ్రామంలో అనుమానాస్పదంగా తిరుగుతున్న మహిళను శుక్రవారం సఖి కేంద్రానికి సిబ్బంది తరలించారు. మండల పరిధిలోని కొంతన్‌పల్లి గ్రామంలో మహిళ అనుమానాస్పదంగా తిరుగుతుండడంతో గ్రామస్తులు అధికారులకు సమాచారం ఇచ్చారు. మహిళా శిశు సంక్షేమ శాఖ సామాజిక కార్యకర్త శంకర్, సోషల్ వర్కర్ సరిత వచ్చి మహిళను అదుపులోకి తీసుకున్నారు. పూర్తి విచారణ అనంతరం వివరాలు వెల్లడిస్తామని చెప్పారు.

ఓర్వలేకనే మైనార్టీలపై దాడులు

గజ్వేల్‌రూరల్: కులమతాలకు అతీతంగా నిరుపేదలకు సేవలు అందిస్తున్న ఎస్‌డీఎఫ్ సభ్యురాలు మహమ్మద్ సుల్తానా ఉమర్‌పై బీజేపీ నేతల దాడిని ఖండిస్తున్నామని ఎస్‌డీఎఫ్ రాష్ట్ర కన్వీనర్ ఆకునూరి మురళి పేర్కొన్నారు. ఈసందర్భంగా గజ్వేల్‌కు చెందిన పలువురు మురళిని కలిశారు. కార్యక్రమంలో నాయకులు ఖాలీదాపర్విన్, రచయిత సైకిబాబా, డీబీఎఫ్ జాతీయ కార్యదర్శి శంకర్, కల్పన తదితరులు పాల్గొన్నారు.